www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 2, జూన్ 2025 పేజీలు: 04



ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన స్థానిక ప్రజలు

# పేద ప్రజలకు అండగా.. హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్..

- 30 ఏళ్లుగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-జూన్ 01:

హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ 30ఏళ్లుగా గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు, అండగా ఉంటుందని, హెచ్‌ఆర్జేఆర్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఆర్జేఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సేవలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని, గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు మిగతా 2లో..





ఉచిత మెగా వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి, పక్కచిత్రంలో వైద్యులు పర్యవేక్షిస్తున్న దృశ్యం

# అధ్యక్ష పదవికి అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన యాపర్ల రామ్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్1:



పుట్టుక నుంచే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని తనకు పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కట్టబెట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి యాపర్ల రామ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ బలోపేతం కోసం అధికారం లేకపోయినా అదే పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పనిచేశానని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి మేఘారెడ్డికి నిద్రాహారాలు మాని పనిచేయడంతో పాటు తన వంతు కృషితో ఎమ్మెల్యే గెలుపుకు సుగమమైందని ఆయన తెలిపారు. పెబ్బేరు మిగతా 2లో..

# భూభారతి ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

- తహశీల్దార్ శ్రీనివాస్

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జూన్1:

అన్ని గ్రామాల ప్రజలకు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకోవాలని, మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, ఇట్టి మిగతా 2లో..









# పేదలకు అండగా హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్

(మొదటిపేజీ తరువాయి..)

అందించాలని దృఢ సంకల్పంతో తొర్రూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని, పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు, కరోనా మహమ్మరిని కట్టడి చేసేందుకు, దీర్ఘకాలిక వ్యాధులను అంతమొందించేందుకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి.శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి.సత్య కిరణ్, డాక్టర్ సమర్థరెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ యాదగిరి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.









## భూభారతి చట్టం ద్వారా భూసమస్యలు పరిష్కరించుకోవాలి



(మొదటిపేజీ తరువాయి..)

అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు గ్రామములో అందుబాటులో ఉంటారని తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం ద్వారా తొర్రూరు మండలంలో రెండు టీములు ఏర్పాటు చేయడం జరిగినదని, షెడ్యూల్‌లో తెలిపిన తేదీల ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలకు వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని భూ సమస్యలు ఉన్నవారు షెడ్యూల్ లో తెలిపిన ప్రకారం ఆయా గ్రామాల ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలు విన్నవించుకోవాలని అన్నారు. భూ సమస్యలు ఉన్న వారు భూమి సంబంధిత డాక్యుమెంట్లు తీసుకొని రావాలని కొత్తగా వచ్చిన భూభారతి చట్టం ద్వారా వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3వ తేదీ నుండి రెవెన్యూ అధికారుల టీములు వస్తాయని గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు వస్తున్న తేదీల వివరాలు జూన్ 3వ తేదీ గోపాలగిరి, కొమ్మనపల్లి గ్రామాలు, జూన్ 4వ తేదీ చర్లపాలెం, చింతలపల్లి, జూన్ 5వ తేదీ కర్కాల, అమ్మపురం, జూన్ 6వ తేదీ చీకటాయపాలెం, ఖానాపురం, జూన్ 9వ తేదీ హరిపిరాల, సోమారం, జూన్ 10వ తేదీ గుర్తూరు, పత్తేపురం, జూన్ 11వ తేదీ బొంతుపల్లి, జమస్తాన్ పురం, జూన్ 12వ తేదీ మాటేడు, కంటాయపాలెం, జూన్ 13వ తేదీ పోలేపల్లి, మడిపల్లి, జూన్ 16వ తేదీ వెంకటాపురం, తొర్రూరు, జూన్ 17వ తేదీ నాంచారి మడూర్ వెలికట్ట గ్రామాలలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో/రైతు వేదికలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండడం జరుగుతుందని భూ సమస్యలు ఉన్నవారు ఈ అధికారులకు వివరాలు తెలిపి భూభారతి చట్టం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.

## అధ్యక్ష పదవికి అవకాశం కల్పించండి

(మొదటిపేజీ తరువాయి..)

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎంద రో ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారని, వారం దరికీ తాను వ్యతిరేకం కాదని ఒకసారి అవకాశం కల్పిస్తే పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తా నని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నా రు. పెబ్బేరు మండలంలో వర్గ విభేదాలకు తావు లేకుండా అందరినీ కలుపుకొని పోయి పార్టీ బలో పేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## మల్లు రవికి ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్1:**

రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో పలువురు ఘనంగా సన్మానించారు. ఆదివారం సాయంత్రం గాంధీ భవన్‌లో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వనపర్తి నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాహుల్ గాంధీ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన వందన్

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జూన్1:**



ఖమ్మంలో ఇటీవల జరిగిన 30వ జాతీయస్థాయి అండర్-12 కరాటే పోటీలలో పెద్దవంగర పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మద్దెల సుధాకర్ చిన్న కుమారుడు మద్దెల వందన్ అద్భుత ప్రదర్శన కనబరిచి బ్రౌన్ మెడల్‌ను గెలుచుకున్నాడు. ఈ విజయం వందన్ పట్టుదల, కఠోర శ్రమకు నిదర్శనం. ఈ పోటీలలో వందన్ కేవలం బ్రౌన్ మెడల్‌తోనే ఆగిపోలేదు. తన ప్రతిభకు గుర్తింపుగా సర్టిఫికెట్‌ను, సీల్డ్ నగదు బహుమతిని కూడా అందుకున్నాడు. అంతేకాకుండా, కరాటేలో తన నైపుణ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు వీలుగా బ్లూ బెల్ట్‌ను కూడా సాధించాడు. ఈ విజయాలు వందన్‌కు భవిష్యత్తులో కరాటేలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయి. మద్దెల వందన్ సాధించిన ఈ విజయం అతని కుటుంబానికి, పెద్దవంగర పోలీస్ స్టేషన్‌కు, ముఖ్యంగా అతని తండ్రి మద్దెల సుధాకర్‌కు ఎంతో గర్వకారణం. ఒక కానిస్టేబుల్ కుమారుడు జాతీయ స్థాయిలో రాణించడం ఎందరికో ఆదర్శప్రాయం. ఇది తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల శిక్షణ, వందన్ అంకితభావం కలగలిసి సాధించిన విజయం. ఈ విజయం వందన్‌కు కరాటేలో మరింత అంకితభావంతో ముందుకు సాగేందుకు మార్గదర్శకమవుతుంది.

# అధ్యక్ష పదవికి అవకాశం కల్పించండి

### -ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన యాపర్ల రామ్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పుట్టుక నుంచే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని తనకు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి యాపర్ల రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అధికారం లేకపోయినా అదే పార్టీని నమ్ముకొని పార్టీ కోసం పనిచేశానని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి మేఘారెడ్డికి నిద్రాహారాలు మాని పనిచేయడంతో పాటు తన వంతు కృషితో ఎమ్మెల్యే గెలుపుకు సుగమమైందని ఆయన తెలిపారు. పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎందరో ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారని, వారందరికీ తాను వ్యతిరేకం కాదని ఒకసారి అవకాశం కల్పిస్తే పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పెబ్బేరు మండలంలో వర్గ విభేదాలకు తావు లేకుండా అందరినీ కలుపుకొని పోయి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము లేదు



### -బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్ లు అన్నారు.

ఆదివారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో 20 రోజులుగా వరి ధాన్యం కుప్పలుగా పేరుకుపోయినా తూకం వేయకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో 20 వేలకు పైగా పేరుకుపోయిన ధాన్యం సంచులను వెంటనే తూకం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లుకు ఫోన్ ద్వారా సమస్యలు తెలియజేస్తే స్వయంగా కొనుగోలు కేంద్రం సందర్శించి రెండు మూడు రోజుల్లో పూర్తిగా ధాన్యాన్ని కాంటా చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.సీఎంఆర్ ప్రక్రియలో పదేళ్లు టీఆర్ఎస్ 18 నెలలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాణానికి బొమ్మ బొరుసుగా వ్యవహరిస్తూ రైస్ మిల్లర్లతో కుమ్మక్కై భారీగా అవినీతికి తెరలేపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన దాన్యం ఉత్పత్తికి మూడు రెట్లు ఉత్పత్తి అయిందని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్పత్తికి సరిపోను రైస్ మిల్లులు లారీలు హమాలీలు గన్నీ బ్యాగులు సుత్తిలీల ఉంచడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రభుత్వానికి అధికారులకు సమన్వయం కొరవడి రైతు అరిగోస పడుతున్నారని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని పేర్కొన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరి కొనుగోలు విషయంలో అసమర్ధతతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 14 రకాల చిరుధాన్యాలపై మద్దతు ధర పెంచి రైతులకు అండగా నిలిచారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంటే మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని రాబోయే వర్షాకాలం దుష్ట కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ జూలై ఆగస్టు నెలలకు ఒకేసారి పంపిణీకి ఆదేశాలిచ్చారని సన్న బియ్యం పేరిట కాంగ్రెస్ నాటకాలు ఆడుతుందని రేషన్ షాపులలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం తన నిధులతో ఉచితంగా పంపిణీ చేస్తుంటే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మరియు మంత్రుల ఫోటోలు వేసుకొని ఉద్దెర పోజులిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి,ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ నాలాను అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ గా మార్పించండి

### -ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కాలనీవాసుల విజ్ఞప్తి

మీర్ పేట్ నేటి ఫోకస్ న్యూస్:

మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ ఓం సాయి కాలనీలో గత కొన్ని ఏళ్లుగా నెలకొని ఉన్న ఓపెన్ నాలాను మార్పించి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ కు అనుసంధానం చేయించాలని కాలనీవాసులు ఆదివారం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఓం సాయి కాలనీ మాజీ అధ్యక్షులు మామిడి సుదర్శన్ రెడ్డి, అధ్యక్షులు కృష్ణమాచారి, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ, మాజీ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జిల్లెలగూడలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వెంటనే స్పందిస్తూ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు కాలనీవాసులు ఆమె కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు విజయ్, కిషోర్, ధారల శ్రీధర్, కుమార్ శెట్టి, రోజేకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా బచ్చు రాము ఏకగ్రీవ ఎన్నిక

### -ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులుల



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: ఆర్యవైశ్య సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షులుగా బచ్చు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం జరిగిన ఆర్యవైశ్య పట్టణ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన బచ్చు రామును ఏకగ్రీవంగా ఎంపిక చేసి సంఘం ప్రతినిధులు ఘన సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మెట్టుపల్లి దగ్గర ఉన్న రెండు ఎకరాల స్థలంలో మంచి ఫంక్షన్ హాల్ నిర్మించి ఆర్యవైశ్యులకు అందుబాటులోకి తెస్తానని చెప్పారు. తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన సంఘం ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.

# హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పేద ప్రజలకు అండగా...



## 30 ఏళ్లుగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు జూన్ 01

హనుమా%శీ%డ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ 30 ఏళ్లుగా గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు, అండగా ఉంటుందని, హెచ్ఆర్జేఆర్ ఫ్యామిలీ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు.

ఆదివారం తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఆర్జేఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సేవలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని,గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో తొర్రూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని,పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని,వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు,కరోనా మహమ్మరిని కట్టడి చేసేందుకు,దీర్ఘకాలిక వ్యాధులను అంతమొందించేందుకు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని,పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు,అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి సత్య కిరణ్, డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ యాదగిరి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు జూన్ 01

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల సినీయర్ నాయకలు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని అవుతాపురం గ్రామంలో కత్తుల కొమురమ్మ(80) వయోభారంతో మృతి చెందారు. విషయం తెలుసున్న శ్రీనివాస్ అక్కడికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గద్దల స్వామి, రవి, సాగర్, గోపాల్, సంపత్, సందీప్, హరీష్, శివ, సోమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కవి పరమేశ్వరు సన్మానం



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు జూన్ 01

హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో మోగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు శిరోమణి, నాట్య మయూరి, కళారత్న సేవా ప్రతిభ అవార్డుల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న కవి, రచయిత బిర్రు పరమేశ్వర్ను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు శిరీషరెడ్డి సినీ నటుడు పృథ్వీరాజ్ కలిసి శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. కవి, రచయిత పరమేశ్వర్ ఈ కార్యక్రమంలో 'లక్ష్యాన్ని వదలకు' అనే శీర్షిక పైన చేసిన కవిత గానంను అభినందిస్తు వారు ఈ పురస్కారాన్ని అందజేశారు.

ఇది ఆయన సాహిత్య కృషికి, ఆశావాదం. పట్టుదల వంటి విలువలను ప్రతిబింబించే 'లక్ష్యాన్ని వదలకు' కవితకు దక్కిన గుర్తింపు అని హర్షం వ్యక్తం చేస్తూ సహచర ఉద్యోగులు, మండల వాసులు పేర్కొంటున్నారు.



# వనపర్తిలో నిరసన వేదిక ఏర్పాటు చేయాలి

### -టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ సమస్యలపై గళం ఎత్తేందుకు నిరసన వేదిక ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పెద్దలకు, జిల్లా ఉన్నతాధికారులకు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా విజ్ఞప్తి చేశారు. నేడు తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకునేందుకు నిరసన వేదికను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటనలో కోరారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య యుతంగా నిరసన తెలిపేందుకు వేదిక లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. వనపర్తి జిల్లా ఎంతో చైతన్యవంతమైన ప్రాంతమని అందుకు అనుగుణంగా నిరసన తెలిపే వేదిక కూడా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిరసన వేదికకు సహకరించాలని కోరారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీరావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు , బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని కోరారు.